

రామాలయ ధ్వజ స్తంభం వద్ద మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎంపీలు, ఎమ్మెల్యే

రామయ్య సేవలో మాజీ మంత్రి హరీశ్‌రావు

భద్రాచలం, ఫిబ్రవరి 3: భద్రాచలం సీతారామచంద్ర స్వామిని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎంపీ మాలోత్ కవిత, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర శనివారం దర్శించుకున్నారు. ధ్వజ స్థంభం వద్ద నమస్కరించుకుని అంతరాలయంలోని మూలవరుల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీ తాయారమ్మ సన్నిధిలో వారికి అర్చకులు వేదాశీర్వచనం, ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు. సత్తుపల్లి, పినపాక మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, రేగా కాంతారావు, టీఎస్ఎంఐడీసీ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఆర్పీఎఫ్ శిబిరంపై దాడి ఘటనలో..

ఇద్దరు మావోయిస్టులు హతం

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 3: ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా టేకులగూడెం సీఆర్పీఎఫ్ బేస్ క్యాంప్‌పై గత నెల 30న మావోయిస్టులు మెరుపు దాడి చేసి ముగ్గురు జవాన్లను బలి తీసుకున్న సంగతి తెలిసిందే. ఇదే ఘటనలో ఇద్దరు మావోయిస్టులూ మృతిచెందినట్లు శనివారం మావోయిస్టు పార్టీ సౌత్ సబ్ జోనల్ బ్యూరో సమత పేరుతో లేఖ విడుదలైంది. మృతిచెందిన ఇద్దరిలో ఒకరు మహిళా మావోయిస్టు అని లేఖలో పేర్కొన్నారు. మృతిచెందిన మహిళా మావోయిస్టు పేరు మాండవి మంగా అలియాస్ రాజే అని, ఈమె మావోయిస్టు పార్టీలో కంపెనీ-2కి చెందిన సెక్షన్ కమాండర్ పని చేసిందని లేఖలో ఉన్నది. అలాగే మృతుల్లో మరొకరు మాండవి బొజ్జ అని, ఈయన బెటాలియన్-1కి చెందిన పార్టీ సభ్యుడు అని లేఖలో ఉన్నది.

కేటీపీఎస్‌లో ఆటలపోటీలు ప్రారంభం

మాట్లాడుతున్న సీఈ ప్రభాకర్‌రావు

పాల్వంచ, ఫిబ్రవరి 3: పాల్వంచ కేటీపీఎస్ 5, 6 దశల స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో టీఎస్ జెన్కో రాష్ట్ర స్థాయి హాకీ, బాస్కెట్‌బాల్ ఇంటర్ ప్రాజెక్టు టోర్నమెంట్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను కేటీపీఎస్ ఏ కాలనీలోని విద్యుత్ కళాభారతి క్రీడామైదానంలో కేటీపీఎస్ 5, 6, 7 దశల సీఈలు మేకా ప్రభాకర్, వెంకటేశ్వరరావు ప్రారంభించారు. టీఎస్ ఎన్పీ పరిధిలోని వివిధ థర్మల్, హైడల్ స్టేషన్లతో పాటు విద్యుత్ సౌధా నుంచి క్రీడాకారులు పోటీల్లో తలపడుతున్నారు.

12న విద్యార్థులకు వివిధరకాల పోటీలు: డీఈవో

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 3: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 12న జిల్లాస్థాయిలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పెయింటింగ్, కవిత్వం, పాటలు, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు డీఈవో వెంకటేశ్వరచారి తెలిపారు. ఈ పోటీల్లో ప్రతి పాఠశాల నుంచి విద్యార్థులు పాల్గొనేలా అన్ని మండలాల విద్యాశాఖాధికారులు, హెచ్ఎంలు చొరవ చూపాలని ఆదేశించారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజును 9247296012 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

టీఎస్ఎస్‌టీఎఫ్ ఫోరం పరీక్షలో త్రివేణి విజయకేతనం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 3: స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో శనివారం జరిగిన తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం జిల్లాస్థాయి పరీక్షలో పదో తరగతి సోషల్ బిట్స్ పరీక్ష విభాగంలో త్రివేణి సరస్వతి క్యాంపస్‌కు చెందిన విద్యార్థి సాయిహర్షన్ మొదటిస్థానం సంపాదించి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. డీఈవో వెంకటేశ్వరచారి, ఫోరం అధ్యక్షుడు తారాసింగ్ బహుమతులు అందజేశారు. విద్యార్థులను త్రివేణి, కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్లు జగదీశ్, వీరేంద్రచౌదరి, సీఆర్‌వో మురళీకృష్ణ అభినందించారు.

జీవీకే వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 3: రాష్ట్ర వ్యవసాయశాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సుజాతనగర్ సమీపంలో ఉన్న ఆయన మిత్రుడు, ప్రముఖ న్యాయవాది జీవీకే మనోహర్ వ్యవసాయ క్షేత్రాన్ని బసందర్శించారు. పామాయిల్ చెట్ల ఎదుగుదలను పరిశీలించి జీవీకే మనోహర్‌రావును అభినందించారు.

జాతీయ రహదారికి మరమ్మతులు

అశ్వారావుపేట, ఫిబ్రవరి 3: అశ్వారావుపేటలో జాతీయ రహదారి గుంతలు తేలి అధ్వానంగా మారింది. వాహనదారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని చూసి ఎమ్మెల్యే ఆదినారాయణ స్పందించారు. వెంటనే రహదారికి మరమ్మతులు చేయించాలని ఆర్అండ్‌బీ అధికారులు మరమ్మతులు చేయించాలని ఆదేశాలిచ్చారు. దీంతో అధికారులు శనివారం రాత్రి కార్మికులతో జాతీయ రహదారికి మరమ్మతులు చేయించారు. ఆర్అండ్‌బీ ఏఈ కృష్ణార్జునరావు పనులను పర్యవేక్షించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నేటి నుంచి బెళగావి ఎక్స్‌ప్రెస్

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 3: కొత్తగూడెంలోని భద్రాచలం రోడ్ రైల్వేస్టేషన్ నుంచి బెళగావి వరకు రైల్వే అధికారులు ఆదివారం నుంచి బెళగావి ఎక్స్‌ప్రెస్ రైలును నడుపనున్నారు. రైలు నంబర్ 07335 పేరుతో బెళగావి ఎక్స్‌ప్రెస్ రైలు భద్రాచలం రోడ్ నుంచి ఆదివారం సాయంత్రం 4:35కు బయలుదేరుతుంది. డోర్నకల్, మహబూబాబాద్, కేసముద్రం, వరంగల్, కాజీపేట మీదుగా బెళగావికి వెళ్లనుంది. అదేవిధంగా రైలు నంబర్ 07336 పేరుతో బెళగావి ఎక్స్‌ప్రెస్ కాజీపేటలో సోమవారం ఉదయం 7:33 గంటలకు బయలుదేరి వరంగల్, కేసముద్రం, మహబూబాబాద్, డోర్నకల్ మీదుగా ఉదయం 11:30 గంటలకు భద్రాచలం రోడ్‌కు చేరుకుంటుంది.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కాంగ్రెస్ హామీల అమలుకు పోరు

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పినపాక నియోజకవర్గ సమావేశంలో మాజీ మంత్రి హరీశ్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు, చిత్రంలో ఎంపీలు

మణుగూరు టౌన్, ఫిబ్రవరి 3: ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యేలా పోరు సాగించాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. మణుగూరులోని హనుమాన్ ఫంక్షన్ హాల్లో శనివారం జరిగిన బీఆర్ఎస్ పినపాక నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు అర్థమవుతున్నాయని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 12 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, ఆరు లక్షల మంది ఆటోడ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డ్రైవర్లకు నెలకు రూ.15 వేల పెన్షన్ ఇవ్వాలని, ఆయిల్‌పాం రైతులకు రూ.15 వేల మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ నెల ఆసరా పెన్షన్లను, రైతుబంధు సాయాన్ని ఇప్పటికీ ఇవ్వలేదని దుయ్యబట్టారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆర్థిక మంత్రి భట్టి ఉన్నప్పటికీ ఒరిగిందేమీలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షమేనని స్పష్టం చేశారు. నాగార్జునసాగర్ నీటిలో 50 శాతం వాటా తెలంగాణకే ఉండాలని కేసీఆర్ నేతృత్వంలో పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తెలంగాణ ప్రాజెక్టులన్నీంటినీ ఢిల్లీలో తాకట్టు పెట్టిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకోవాలని, తక్షణమే రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా నేనే పోటీ చేస్తా: కవిత

పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ నేతలు కేటీఆర్, హరీశ్‌రావుల ఆశీస్సులతో మహబూబాబాద్ ఎంపీగా మళ్లీ తానే పోటీ చేస్తానని ఎంపీ మాలోత్ కవిత ప్రకటించారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఈ నియోజకవర్గ ప్రజలు తనకు 26 వేల ఓట్ల మెజార్టీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈసారి కూడా భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పంచాయతీల అభివృద్ధిలో ప్రత్యేకాధికారులే కీలకం

- 7 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు
- నీటి ఎద్దడి నివారణకు 15వ ఆర్థిక సంఘం నిధులు
- కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర మంత్రి సీతక్క

వీడియో కాన్ఫరెన్స్‌లో కొత్తగూడెం కలెక్టరేట్ నుంచి పాల్గొన్న జిల్లా అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ ప్రత్యేకాధికారులు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి సీతక్క అన్నారు. ఆమె శనివారం ములుగు కలెక్టరేట్ నుంచి కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు, పంచాయతీ ప్రత్యేకాధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణ, ఉపాధి హామీ పథకం తదితరాంశాలపై చర్చించారు. ఈ నెల 7 నుంచి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, చివరి రోజున ముగింపు కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని, ఉత్తమ పంచాయతీలకు కలెక్టర్లు ప్రశంసాపత్రాలు ఇవ్వాలని ఆదేశించారు. గంజాయి, గుట్కా, మద్యం వంటి దురలవాట్లకు వ్యతిరేకంగా యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మంచినీటి ఎద్దడి నివారణ, పారిశుధ్య పనులకు 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించుకోవచ్చని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులు రూ.10 కోట్లతో పనులు చేపట్టాలన్నారు. కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల, జడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమాకాంత్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేశ్, పంచాయతీరాజ్ ఇంజినీర్లు శ్రీనివాసరావు, మంగ్యా, ఏపీడీ రవి, డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి పాల్గొన్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

పాల్వంచ, ఫిబ్రవరి 3: పాల్వంచ శేఖరం బంజర గ్రామానికి చెందిన జర్పుల మంగ్యా (58) రైల్వేట్రాక్‌పై తలపెట్టి శనివారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. మృతుడికి ముగ్గురు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మంగ్యా.. తన ఇద్దరు కుమార్తెలకు వివాహం చేశాడు. కుమారుడు, రెండో కూతురు దివ్యాంగులు కావడంతో ఇద్దరినీ చూసి మనోవేదనకు గురవుతూ మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున సమీపంలోని రైల్వేట్రాక్‌పై తలపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ద్వాలి ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్సై బాణాల రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

222 కిలోల గంజాయి పట్టివేత

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 3: అక్రమంగా తరలుతున్న గంజాయి రవాణా వాహనాన్ని త్రీ టౌన్ పోలీసులు చేజ్ చేసి పట్టుకున్నారు. కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఒడ్డేపల్లి మురళి కథనం ప్రకారం.. త్రీ టౌన్ పోలీసులు ఓల్డ్ డిపో ఏరియాలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో తప్పించుకునేందుకు ప్రయత్నించిన ఓ కారును చేజ్ చేసి పట్టుకున్నారు. తనిఖీ చేయగా అందులో రూ.55.59 లక్షల విలువైన 222 కిలోల గంజాయి ఉంది. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా సదరు వ్యక్తులు రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌కి చెందిన సునీల్, సత్రం అలియాస్ సత్పల్ (డ్రైవర్)గా గుర్తించారు. గంజాయితోపాటు వారి నుంచి రెండు మొబైల్ ఫోన్లు, రూ.1,800 నగదు, ఇన్నోవా వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.

లైంగిక దాడి యత్నంపై కేసు

అశ్వారావుపేట, ఫిబ్రవరి 3: ఇంట్లో నిద్రిస్తున్న ఒక మహిళపై లైంగిక దాడికి యత్నించిన ఓ వ్యక్తిపై అశ్వారావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. వేదాంతపురానికి చెందిన ఓ మహిళ జనవరి 29న రాత్రి ఇంట్లో నిద్రిస్తున్నది. ఇదే గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు ఆమె ఇంట్లోకి ప్రవేశించి లైంగిక దాడికి యత్నించాడు. ఆమె కేకలు వేయడంతో వెంకటేశ్వరరావు పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు శనివారం వెంకటేశ్వరారావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

దాడి విషయమై మరో వ్యక్తిపై..

దాడి విషయమై అశ్వారావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఓ వ్యక్తిపై కేసు నమోదైంది. గుమ్మడవల్లికి చెందిన దేరంగుల వెంకన్న, బత్తుల రామకృష్ణ శనివారం గ్రామంలోని రోడ్డు పక్కన దిమ్మెపై కూర్చున్నారు. వీరిద్దరికీ ఓ విషయమై వాగ్వాదం జరిగింది. తర్వాత ఏమైందో తెలియదు గానీ వెంకన్న పోలీసులను ఆశ్రయించి తనపై రామకృష్ణ దాడి చేసినట్లు ఫిర్యాదు చేశాడు. పోలీసులు రామకృష్ణపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంగన్‌వాడీకి ఫ్యాన్లు అందజేత

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 3: మండలంలోని కృష్ణసాగర్ అంగన్‌వాడీ కేంద్రానికి ఐటీసీ ఉద్యోగి బాణాల నాగబ్రహ్మం మూడు ఫ్యాన్లు సమకూర్చారు. ఆయన తరపున వీటిని మాలమహానాడు మండల అధ్యక్షుడు రవివర్మ శనివారం అందించారు. కృష్ణసాగర్ సర్పంచ్ కోడి వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ గోవింద్, వార్డు సభ్యుల పదవీకాలం ముగిసిన సందర్భంగా వారిని సత్కరించారు.

హరీశ్‌రావుకు ఆటోడ్రైవర్ల వినతి

భద్రాచలం, ఫిబ్రవరి 3: మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం ఫలితంగా తాము రోడ్డున పడ్డామని ఆటో డ్రైవర్లు ఆవేదనతో ఉన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ మాజీ మంత్రి హరీశ్‌కు వారు శనివారం భద్రాచలంలో వినతిపత్రం ఇచ్చారు. వారి సమస్యలను హరీశ్‌రావు విన్నారు.

మాజీ మంత్రి హరీశ్‌రావుకు సత్కారం

మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును సన్మానిస్తున్న తాళ్లూరి పంచాక్షరయ్య, జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత

సారపాక/ బూర్గంపహాడ్/ కరకగూడెం, ఫిబ్రవరి 3: బూర్గంపహాడ్ మండలంలోని ఇరవెండి గ్రామంలో తాళ్లూరి పంచాక్షరయ్య ట్రస్ట్ చైర్మన్ పంచాక్షరయ్యను మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు శనివారం కలిశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావుకు పంచాక్షరయ్య శాలువా కప్పి సత్కరించారు. హరీశ్‌రావు కూడా తాళ్లూరిని సత్కరించారు. ఎంపీలు మాలోత్ కవిత, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పాల్గొన్నారు.

జడ్పీటీసీ నివాసంలో..

బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురంలోని జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత ఇంటికి మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు శనివారం వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనను జడ్పీటీసీ శ్రీలత సత్కరించారు. బీఆర్ఎస్ నాయకులు బిక్కసాని శ్రీనివాసరావు, జలగం జగదీశ్, వల్లూరిపల్లి వంశీకృష్ణ, పోతిరెడ్డి గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావు పరామర్శ

కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక భర్త రేగా సత్యనారాయణ ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకున్నారు. మండలంలోని కుర్నవల్లిలో ఉన్న ఆయనను మాజీ మంత్రి హరీశ్‌రావు శనివారం పరామర్శించారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు హక్కు పొందాలి: కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఎన్నికలకు పట్టభద్రులంతా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఒక ప్రకటనలో కోరారు. నవంబర్ 2020 నాటికి డిగ్రీ/తత్సమాన పట్టభద్రులంతా ఓటు హక్కు నమోదుకు అర్హులని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 22,510 మంది ఓటు హక్కు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఓటు హక్కు నమోదు పత్రం (ఫారం-18) పూర్తి చేసి తహసీల్ కార్యాలయాల్లో, కొత్తగూడెం-భద్రాచలం ఆర్డీవో కార్యాలయాల్లో ఇవ్వవచ్చని సూచించారు. ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేయవచ్చని పేర్కొన్నారు. ఈ నెల 24న ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. దీనిపై అభ్యంతరాలను ఈ నెల 24 నుంచి మార్చి 14వ తేదీ వరకు స్వీకరించి, ఆ తర్వాత తుది జాబితా ప్రకటించనున్నట్లు వివరించారు.

క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి: భానుమతి

లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 3: క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి సూచించారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా మండలంలోని రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో శనివారం జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. క్యాన్సర్‌ను సకాలంలో గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొత్తగూడెం జనరల్ హాస్పిటల్ పల్లివేట్‌కేర్ వైద్యురాలు జే.స్వరూప మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యధిక మరణాలు క్యాన్సర్ వల్లనే సంభవిస్తున్నాయని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్‌కుమార్ మక్కడ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పురుషోత్తమరావు, లక్ష్మీదేవిపల్లి ఎస్సై సంతోశ్‌కుమార్, ప్రిన్సిపాల్ హవీలా, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నిరంజన్‌రావు, జ్యోతి విశ్వకర్మ, నాగప్రవంతి, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

ప్రతి దాడిలో వృద్ధుడి మృతి.. అశ్వారావుపేటలో ఘటన

అశ్వారావుపేట, ఫిబ్రవరి 3: మద్యానికి బానిసై భార్యపై భర్త దాడి చేస్తుండగా అప్రమత్తమైన ఆమె కుమారుడితో కలిసి ప్రతిదాడిలో భర్తను హతమార్చిన ఘటన శనివారం అశ్వారావుపేటలో వెలుగు చూసింది. పట్టణంలో నివాసం ఉంటున్న కోనా భద్రం (72) కొన్నాళ్ల నుంచి మద్యానికి బానిసయ్యాడు. ప్రతిరోజూ మద్యం తాగి భార్య రాములమ్మపై దాడి చేస్తున్నాడు. భర్త వేధింపులకు తాళలేక రాములమ్మ ఇటీవల ఆసుపాకలో ఉంటున్న కూమార్తె విజయలక్ష్మి ఇంటికి వెళ్లింది. శుక్రవారం తిరిగి అశ్వారావుపేటకు వచ్చింది. ఇంటికి వచ్చిన భార్యపై తిరిగి భర్త దాడి చేస్తున్నాడు. దీంతో కుమారుడు నరేష్ అడ్డుకోబోయాడు. అయినప్పటికీ తండ్రి దాడి చేస్తూనే ఉన్నాడు. దీంతో రాములమ్మ ఆమె కుమారుడు కర్రలతో భద్రంపై ప్రతి దాడికి పాల్పడ్డారు. ఘటనలో భద్రం తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం కుటుంబ సభ్యులు క్షతగాత్రుడిని ఖమ్మంలోని ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. భద్రం మృతదేహాన్ని రాములమ్మ, కుమారుడు ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో దహనం చేసేందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ మేరకు ఏలూరు జిల్లా జీనుగుమిల్లి మండలం రైతుగూడేనికి చెందిన బంధువు గురుమూర్తికి సమాచార మిచ్చారు. గురుమూర్తి తాను చివరి సారి మృతదేహాన్ని చూస్తానని పట్టుబట్టాడు. దీంతో రాములమ్మ, నరేశ్ ఓ వాహనంలో మృతదేహాన్ని గురుమూర్తి ఉంటున్న గ్రామానికి తీసుకువెళ్లారు. భద్రం మృతదేహంపై గురుమూర్తి గాయాలను గుర్తించి వెంటనే అశ్వారావుపేట పోలీసులకు సమాచారం ఇచ్చాడు. భద్రం మృతిపై రాములమ్మతో పాటు ఆమె కుమారుడు నరేశ్, కుమార్తె విజయలక్ష్మిపైనా కేసు నమోదు చేసినట్లు సీఐ పెద్దనకుమార్, ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. భద్రం చేస్తున్న దాడిని ప్రతిఘటించేందుకే రాములమ్మతోపాటు ఆమె కుమారుడు నరేశ్ దాడికి పాల్పడినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు.

'శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి'

రామవరం, ఫిబ్రవరి 3: సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వాసిత ప్రాంత ప్రజలు, మహిళలకు, యువతకు అందించే ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఏరియా సేవా అధ్యక్షురాలు మధుర వాణి శాలెంరాజు సూచించారు. రుద్రంపూర్ ఆర్‌సీవోఏ క్లబ్‌లో రుద్రంపూర్, గౌతంపూర్, రామవరం నిరుద్యోగ మహిళలు, గృహిణుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వృత్తి శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించారు.

హరీశ్‌రావును కలిసిన జోగేశ్వరరావు

దమ్మపేట రూరల్, ఫిబ్రవరి 3: మాజీ మంత్రి హరీశ్‌రావును రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు శనివారం భద్రాచలంలో కలిశారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి పనిచేయాలని హరీశ్‌రావు సూచించినట్లు జోగేశ్వరరావు తెలిపారు.

నాలుగు గ్రామాల్లో వైద్య శిబిరాల ఏర్పాటు

పర్ణశాల, ఫిబ్రవరి 3: పర్ణశాల పీహెచ్‌సీ పరిధిలోని పర్ణశాల, గౌరారం, ముల్కనపల్లి, పైడుగూడెం గ్రామాల్లో పీహెచ్‌సీ వైద్యాధికారులు శనివారం హెల్త్ క్యాంపులు ఏర్పాటుచేశారు. మొత్తం 69 మంది రోగులను డాక్టర్ రేణుకారెడ్డి పరీక్షించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు.

మూడు ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలి

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 3: భద్రాచలం రోడ్ కొత్తగూడెం నుంచి బయలుదేరే మూడు ప్యాసింజర్లను మూడేండ్ల క్రితం రద్దు చేసినందున ఇప్పటికైనా వాటిని పునరుద్ధరించాలని రైల్వేలైన్ సాధన కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు రైల్వే అధికారులకు వినతిపత్రాన్ని అందించారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన సీఎండీ

రామవరం, ఫిబ్రవరి 3: సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను సీఎండీ బలరాం హైదరాబాద్‌లో శనివారం ఆవిష్కరించారు.

'టెన్త్ విద్యార్థులు ఒత్తిడిని అధిగమించ